16న ఉచిత మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల, ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు ఈ నెల16మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2,3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు, పరీక్ష రిపోర్టులు తీసుకొనిరావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారని శిబిరం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం, సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లను 9490098311 సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com


నేడు టాప్రా రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్లో ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పై ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు చేస్తారని, ఆరోగ్యశ్రీ కార్డు వున్న సాధారణ వ్యక్తులకు కూడా ఉచిత కంటి పరీక్షలు ఉచిత ఆపరేషన్లు చేసునున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్‌కు ఎంపిక చేయబడిన వారిని నల్గొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్యం వారే వారి వాహనంలో ఉచితంగా తీసుకొని వెళ్లి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారని పేర్కొన్నారు. కావున విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్వర్‌తో... సతమతం


- పనిచేయని మిషన్ భగీరథ యాప్
- ముందుకు సాగని సర్వే
- తీవ్ర ఒత్తిడిలో పంచాయతీ కార్యదర్శులు



గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీరు తెన్నుల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇంటింటికి నల్లా కలెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మిషన్ భగీరథ పనితీరును తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. సర్వే చేసేందుకు ఆ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు అప్పగించింది. అయితే ఇంతవరకు బాగానే ఉన్నా మిషన్ భగీరథ సర్వేలో సర్వర్ ఎల్లవేళలా బిజీగా వస్తు (మిషన్ భగీరథ అప్లికేషన్) యాప్ పని చేయకపోవడం వల్ల అనేకరకాల సమస్యలు తలెత్తుతూ సర్వే ముందుకు సాగటం లేదు. దీంతో పది రోజుల్లో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించిన ఉన్నతాధికారులకు ఏం చెప్పాలో అర్థం కాకా పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 3లక్షలా93వేల మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయి. ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ను పది రోజుల్లో పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులను అధికారులు ఆదేశించారు. సర్వర్ సమస్యతో నేటికీ పంచాయతీ కార్యదర్శులు సర్వే సగానికి కూడా పూర్తి చేయలేకపోయారు. గడువులోగా సర్వే ను పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ చర్యలేవి కనబడటం లేదు. దీంతో సర్వే పది రోజుల్లో ముగిసే అవకాశం లేదు. సగానికి పైగా సర్వే పూర్తయినా గొప్పే అని పలువురు పంచాయతీ కార్యదర్శులులే పేర్కొనటం గమనార్హం.



సర్వర్‌లో తలెత్తుతున్న సమస్యలు ఇవే ...

సర్వర్ చాలా నెమ్మదిగా పని చేయడం. ఉదయం 10 దాటితే యాప్ పని చేయకపోవడం.తిరిగి సాయంత్రం 6 ఆర్వాతనే యాప్ పనిచేయడం. నల్లా కనెక్షన్ లేకపోయినా ఒకే యజమాని పేరు మీద గరిష్టంగా నాలుగు నుండి ఐదు పేర్లు ఉండటం. ఇంటిపేరు రాకపోవడం వల్ల ఒకే పేరుతో అనేకమంది ఉండటంతో సమస్య తలెత్తడం.ఫోన్ నెంబర్ తప్పనిసరి చేయటం. ఫోన్ నెంబర్లు లేని వారి డేటాను తీసుకోకపోవడం. వృద్ధాప్యంలోని వారి వివరాలను నమోదు ఇబ్బందికరంగా మారడం. తప్పును సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ లేకపోవడం. ఇదంతా ఒక భాగమైతే ప్రస్తుత వానకాల సీజన్లో ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం పంచాయతీ కార్యదర్శులకు చాలా ఇబ్బందికరంగా మారింది. వ్యవసాయ పనులు ఇప్పటికే ప్రారంభమైనందున వివరాలు ఇవ్వడానికి ఎవరు అందుబాటులో ఉండకపోవటం.

అధికారుల బెదిరింపు ధోరణి తగదు

సర్వర్ సమస్యతో సతమతమవుతున్న పంచాయతీ కార్యదర్శులు,ఇతర సిబ్బంది ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. జిల్లా అధికారులు సర్వేను పది రోజుల్లో పూర్తి చేయాలని ఒత్తిడి చేయడంతో మానసిక వేదనకు గురవుతున్నారు. దీంతో వారు సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరినట్లు పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు.అయితే అధికారులు మాత్రం అవేవీ పట్టనట్టు వ్యవహరిస్తూ సమస్య ఏదైనా అప్పగించిన పనిని పది రోజుల్లో పూర్తి చేయాలని లేదంటే మెమోలు ఇస్తామని బెదిరింపుల ధోరణికి పాల్పడుతున్న ట్లు ఆరోపిస్తున్నారు. ఎంతో కష్టపడి ఇల్లు..ఇల్లు తిరిగి పనిచేస్తున్న సర్వర్ సమస్య తలెత్తితే తప్పు తమది కాదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనాసర్వర్ నిరంతరాయంగా పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, టార్గెట్‌లు విధించకుండా సర్వే చేయడానికి సమయం ఇవ్వాలని, పై అధికారులు ఫీల్డ్ సమస్యలు తెలుసుకొని సహకరించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కాంటాక్ట్ నెంబర్లు...

వెంకటేశ్వర్లు (ఎస్ఈ ఆర్ డబ్ల్యుఎస్)

సర్వే కార్యక్రమంలో సుమారు 1200 మంది పాల్గొంటున్నారు. దానివల్ల ఏమైనా ఏదో ఒకసారి నెట్‌వర్క్ ప్రాబ్లం రావచ్చు. బుధవారం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రాబ్లం వచ్చింది. గురువారం ఆ సమస్య ఏమి లేదు. మొత్తంగా పెద్దగా సమస్య అంటూ ఎక్కడ లేదు. నెట్‌వర్క్ సమస్య పరిష్కరించడం కోసం ప్రత్యేకమైన కాంటాక్ట్ నెంబర్లను 9494583494, 9492055553 ఏర్పాటుచేసి గ్రూప్ లలో కూడా వేయడం జరిగింది. అంతే కాకుండా డీపీఓ, ఎంపీడీవోలకు కూడా నెంబర్ ను షేర్ చేసాం. ఇచ్చిన కాంటాక్ట్ నెంబర్ కు ఎవరైతే సర్వే చేస్తున్నారో ఆ వ్యక్తి తన మొబైల్‌తో సంబంధిత నెంబర్‌కు కాల్ చేస్తే సమస్యను వెంటనే పరిష్కరిస్తారు.



ఆశాలకు ఎగ్జామ్ పెట్టే ఆలోచన విరమించుకోవాలి

- సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ
- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఆశాలకు ఎగ్జామ్ పెట్టే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నల్గొండ కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ దాసరి హరిచందనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 30 ఏండ్లుగా గిరిజన ప్రాంతాల్లో, 19 ఏండ్లుగా మైదాన ప్రాంతాల్లో ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖ అనుబంధంగా ప్రజలకు అనేక వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా కాలంలో కూడా తమ ఆరోగ్యాలను ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించారన్నారు. ప్రభుత్వాలు మాత్రం ఆశాలకు వేతనాలు పెంచకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేసే ఎగ్జామ్ నిర్వహించడం దేనికని ప్రశ్నించారు. ఆశాలను తొలగించాలని కుట్ర దాగి ఉందన్నారు. ప్రజా పాలనని చెప్పే రేవంత్ సర్కార్ ఆశా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, జాబ్ చార్ట్ రూపొందించాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, అర్హత కలిగిన ఆశాలకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని, 50 లక్షల ప్రమాద బీమా, మట్టి ఖర్చులకు 50వేలు, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, వివిధ ఎలక్షన్ల డ్యూటీలో డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే ఆలోచన విరమించకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. మహేశ్వరి,టి. వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు,పోలే సత్యనారాయణ, బైరం దయానంద్ ఆశ యూనియన్ జిల్లా నాయకులు ఆర్. కవిత, బి. స్వర్ణ, వసంత, పార్వతమ్మ, బి.అనూష,ఎస్.కె. సలీమా, పుష్పలత,విమల,ఎస్.కె తహర్, సిహెచ్. ధనలక్ష్మి,బి. రేణుక, సత్తమ్మ, బి.కళావతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దయిద్దులు మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కనగల్లు కనగల్లు గ్రామ వాసి నర్సింగు పెద్దయిద్దులు మరణం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి అన్నారు. గురువారం కనగల్లు గ్రామంలో పెద్దయిద్దులు భౌతిక కాయానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల కోసం గ్రామ గ్రామాన కృషి చేశారన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఎస్ఎల్బీసీ కాల్వ కోసం ఉద్యమాలు పోరాటాలు చేశారని తెలిపారు. కూలీలకు కూలి రేట్లు పెరగాలని జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్‌గా గెలిచి ప్రజలకు సేవలు అందించారన్నారు. పెద్దయిద్దులు ఆశయా సాధన కోసం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం, నన్నూరి వెంకట రమణారెడ్డి ,పుచ్చకాయల నర్సిరెడ్డి ,మండల కార్యదర్శి కందుల సైదులు ,మండల కమిటీ సభ్యులు ఎండీ.అక్రమ్ ఎండీ.సుల్తానా, బ్రహ్మనంద రెడ్డి, మాజీ సర్పంచులు చిట్ల లింగయ్య



,నర్సింగ్ కృష్ణయ్య ,ఎంపీటీసీ పాలకూరి సైదులు, శ్రీహరి దోమలపల్లి యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.



విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఉచిత పాఠ్యపుస్తకాలను అందించారు. అనంతరం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని పాఠశాలలను రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కోరారు. గ్రామంలో ప్రభుత్వ బడిని బ్రతికించుకోవడం కూడా గ్రామస్తులు బాధ్యతేనని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, రెమడాల లింగస్వామి, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, బాదం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రైతు సంఘం, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్, ఎస్‌బీఐ బ్యాంకుల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడుతూ వానాకాలం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితిని పెంచి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు వర్తించే విధంగా వెంటనే మాఫీ చేయాలని కోరారు. కొత్త రుణాలు ఇవ్వని కారణంగా రైతులు ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకొని ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని వెంటనే అమలు చేస్తూ వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకట రంగారెడ్డి, కార్యదర్శి వెంకటయ్య, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, ప్రకాష్ రావు, జి.స్వరూప, పరమప్ప, లక్ష్మణరావు, రాచకొండ వెంకట్ గౌడ్, వంటపాక వెంకటేశ్వర్లు, ఆకుల భాస్కర్, వంటపాక కృష్ణ, కొప్పుల అంజయ్య, మర్రి బక్కయ్య, లక్ష్మి నర్సు, జమదగ్ని, శేఖర్, పరమేశం, శంకర్, చందు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేసే వారికి టెండర్లు

ఎమ్మెల్యే బాలు నాయక్



నవతెలంగాణ-దేవరకొండ

సకాలంలో కాంట్రాక్టు పనులు పూర్తి చేసేవారికే టెండర్లు అప్పగించాలని, పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రోడ్లు భవనాల పంచాయతీరాజ్ అధికారులు మరియు కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో కాంట్రాక్టు పనులు చేసే కాంట్రాక్టర్లు అడ్డగోలుగా గుంతలు తవ్వి రోడ్ల వేయకుండానే వదిలేస్తున్నారని, అలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని సూచించారు. నియోజకవర్గంలో చాలా పనులు పెండింగ్లో ఉన్నాయని, కాంట్రాక్టర్లు సిసి రోడ్లు మాత్రమే వేసి మిగతా బీటీ రోడ్లను వదిలేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. బీటీ రోడ్డు వేసిన తర్వాతనే సిసి రోడ్లు వేసే కార్యక్రమం చేపట్టే విధంగా అధికారులు కాంట్రాక్టర్‌కు సూచించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీలు నల్లగాస్ జాన్ యాదవ్, బిక్కు నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ చైర్మెన్లు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, సిరందాస్ కృష్ణయ్య, ఏడుపుల గోవిందు యాదవ్, మారుపాకుల సురేష్ గౌడ్, రోడ్లు భవనాల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

- రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రికెట్ క్రీడాకారులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ దనవత్ తిరుపతి నాయక్‌లు కోరారు. మండలంలోని జంకుతండ గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు.యువత ఆటలతో పాటు చదవులోను రాణించాలని సూచించారు.అనంతరం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి పొందిన మణికంఠ వారియర్స్ జట్టుకు 30వేల నగదు,షీల్డ్, రెండవ బహుమతి పొందిన భగత్ సింగ్ యూత్ 25వెల నగదు,షీల్డ్, మూడవ బహుమతి పొందిన భగత్ సింగ్ టీంకు 15వేల నగదు,షీల్డ్ లతో పాటు, ప్రతిభ కనబరిచిన వారికి వ్యక్తిగత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్,బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మక్ల నాయక్, బిచ్య నాయక్, చిన పాండు, మహేందర్, భగవాన్, మంగ్య నాయక్, మోతీలాల్, క్రీడాకారులు దీవకార్, నరేందర్, మహేందర్, రఘుపతిపాల్గొన్నారు.

కదిలించిన వానర ప్రేమ..!

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోతి
- మృతి చెందిన వానరాన్ని ముద్దాడి వేనుదిరిగిన వానరాలు

నవతెలంగాణ-పెద్దవూర



రోడ్డు ప్రమాదానికి గురై ఓ వానరం మృతి చెందింది. మృతి చెంది రోడ్డుపై పడి ఉన్న వానరాన్ని కదిలించడానికి మిగిలిన రెండు వానరాలు శతవిధాల ప్రయత్నించాయి. వానరం దగ్గరకు ఎవ్వరినీ రానివ్వకుండా అడ్డుకున్నాయి. మృతిచెందిన వానరంలో చలనం లేకపోవడంతో మిగిలిన రెండు వానరాలు ఎంతో ప్రేమతో ముద్దాడి వెనుదిరిగిన ఘటన అక్కడున్న వారిని కదలించింది. ఎలాగైతే ఏమి మిగిలిన కోతులు చనిపోయిన కోతిని ఈడుచుకుంటూ పొదల్లోకి తీసుకెళ్లాయి. ఈ ఘటన గురువారం మండలంలోని బెట్టేలా తాండ సమీపంలో నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి 220 కేవి సబ్ స్టేషన్ ముందు జరిగింది. ఈ వానరుల ప్రేమ దృశ్యం నవతెలంగాణ కెమెరాకు ఉదయం 7 గంటల సమయంలో చిక్కింది. మనుషుల మధ్య మానవత్వం మంటగలుస్తున్న ఈ రోజుల్లో రెండు వానరాలు తన సహచర వానరంపై చూపిన ప్రేమ అక్కడ చూస్తున్న వారి హృదయాలను కలచి వేసింది.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ప్రాంతాల్లో ఇండ్లల్లో వరద నీరు రావడంతో గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పరిశీలించారు. ఉస్మాన్ పూర్, సీతారాంపురం, బంగారుగడ్డ ప్రాంతాల్లో ఉన్న పెద్ద మురుగు కాలువలో పూడిక, చెత్తా చెదారం తీయని కారణంగా మురుగు నీరు ఉప్పొంగి రోడ్లపైకి వచ్చాయని



ఆ వార్డు కౌన్సిలర్ ఎండీ.జానిక్రికెటర్ కమిషనర్ కు తెలిపారు. అదేవిధంగా రోడ్లపై చిన్న కల్వర్టులు నిర్మించడం వల్ల భారీ వరద నీరు ఇండ్లల్లోకి వచ్చిందని ,రోడ్లపై చిన్న కల్వర్టుల స్థానంలో పెద్దవి నిర్మించాలని కమిషనర్ ను కోరారు. అదేవిధంగా సరైన మురుగు కాల్వలు లేని కారణంగా షాబునగర్ లోని తెలుగు, ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలల ఆవరణలో వరద నీరు నిలిచి పోయాయని కౌన్సిలర్ గంధం రామకృష్ణ తెలిపారు. పెద్ద మురుగు కాల్వలో చెత్తా చెదారం తీయని కారణంగా వరద నీరు ఇళ్లలోకి వస్తున్నాయని చెప్పారు. వెంటనే పూడికలు తొలగించే పనులు చేపట్టాలని కమిషనర్ ను కోరారు. ఎన్నికల ఉన్నందున పూడికలు తొలగించే పనులు చేపట్టలేదని, త్వరలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చేపడతామని కౌన్సిలర్లకు వివరించారు.

చెర్వుగట్టు ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టులోగల శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెర్వుగట్టు నందు భక్తులు సమర్పించిన కానుకల ఆలయ హుండీలను గురువారం లెక్కించగా రూ. 57,13,100 వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, పేర్కొన్నారు. గట్టుకింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ. 11,38,720లు గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 45,74,380 మొత్తం 78 రోజులకు గానురూ. 57,13,100వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ, సమాయ కమీషనరు కె. మహేంద్రకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, నందిగామ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్.డి.ఎఫ్.సి., నల్లగొండ బ్రాంచి సిబ్బంది , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

బీమాతో భరోసా

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన బొడ్డు సైదులు మరణించగా వారి సతీమణి బొడ్డు మంగమ్మ కు రూ.2 లక్షల బీమా చెక్కును మాజీఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, కౌన్సిలర్లు రాచకొండ సునీల్, పల్లవి , నాయకులు పోతుల రవి, తక్కెళ్లపల్లి ప్రభాకర్ రావు, రావిరాల మల్లయ్య, గుర్రం గణేష్, చెవుగోని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com

పంట రుణాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



పంటరుణాలు ఇవ్వాలని, ఎరువులు, విత్తనాలు పంపిణీచేయాలని కోరుతూ అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ ఒకవైపు రుతుపవనాలు తరుముకొస్తుంటే విత్తనాల కోసం రైతులు ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వెంకటకృష్ణ, నర్సిరెడ్డి, బొల్లె వెంకన్న ,సంజీవరెడ్డి ,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య ,వీరా నాయక్, సంఘం వీరయ్య, కొరివి అంజయ్య , వీరారెడ్డి వీరయ్య పాల్గొన్నారు.

కోదాడలో జోరుగా వర్షం

నవతెలంగాణ-కోదాదరూరల్



కోదాడ పట్టణంలో ఉరుములు మెరుపులతో జోరుగా వర్షం గురువారం సాయంత్రం కురిసింది. దీంతో కాలువలు నీటి కుంటలు జలమయం అయ్యాయి. ఉరుములు మెరుపులకు విద్యుత్ అధికారులు విద్యుత్‌ను నిలిపివేయడంతో పట్టణ ప్రజలు ఒకింత ఇబ్బందులకు గురయ్యారు. గత కొన్ని రోజుల క్రితం వేసవి తాపానికి ఇబ్బందులు పడిన పట్టణ ప్రజలు. వర్షాలు కురవడంతో ఒకంత ఉపశమనానికి లోనయ్యారు. వేసవికాలంలో కోదాడ పట్టణ పెద్ద చెరువు ఎండిపోవడంతో బోర్లలో నీళ్ల తగ్గడంతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత వర్షాలకు నీటి ఎద్దడి సమస్య పోయినట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవు

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే ఎటువంటి అధికారి, ఉద్యోగి అయిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకట్రావు హెచ్చరించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి అధికారులతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ శాఖకు చెందినవారైనా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎవరికీ ఎటువంటి మినహాయింపులు లేవన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోనిఅవుట్‌సోర్స్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. సక్రమంగా పనిచేసేవారిని ప్రోత్సహిస్తామని విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఒక ఔట్సోర్సు ఉద్యోగి విధులకు హాజరు కావడంలేదని జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడి కాగా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఏ అధికారిని ఉపేక్షించేది లేదని, ఇకనుండి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్ని శాఖల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.అధికారులు పనితీరు మార్చుకొని విధుల పట్ల బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు.

పురుగు మందు డబ్బాతో వృద్ధురాలు నిరసన

నవతెలంగాణ-మోతే



నమ్మినోడు నట్టేట ముంచడంతో వృద్ధురాలు పురుగుమందు డబ్బాతో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపింది. మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ తహసీల్దార్ సంఘమిత్రకు తన బాధను వ్యక్తపర్చింది. ఆత్మకూరు ఎస్‌మండలం విస్తాలపురం గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో తరచూ గొడవలు జరుగుతున్నాయంటూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నానని చెప్పి రావి పహాడ్ గ్రామంలో తమ వద్ద ఉంటూ పై చదువులు చదివేవాడని తెలిపారు. 2009లో నా భర్త పెద వెంకటరెడ్డి ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాదులో చికిత్స చేయిస్తానని తన వెంట తీసుకువెళ్లి, సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తమకున్న 14 ఎకరాల 36 గుంటలు గిఫ్ట్ డిడి కింద పట్టా చేయించుకున్నారని ఆమె వాపోయారు 2017 సంవత్సరంలో రైతుబంధు తమ అకౌంట్లో జమ కాకపోవటంతో అనుమానం వచ్చిందని తెలిపారు. తీరా విచారణ చేయగా ఎర్ర శ్రీనివాసరెడ్డి పేరు మీద పట్టా అయినట్టు తెలిసిందని ఆవేదన వ్యక్తం చేసింది.నవంబర్ 21 2018లో హైదరాబాదులో చికిత్స చేయిస్తానని తీసుకెళ్లి పెరుగు అన్నంలో మందు కలిపితన భర్తను చంపినట్లు ఆమె బాధను వ్యక్తం చేసింది. నేను ఒకప్పుడు మా గ్రామంలో పెద్ద ఆసామిని నేడు నాకు పూట గడవడమే కష్టంగా ఉందని తెలిపారు. నాకు న్యాయం చేయాలని వేడుకుంది. తహసీల్దార్ సంఘమిత్ర భూవివాదం కోర్టులో ఉంది కాబట్టి కోర్టులో తేల్చుకోవాలని చెప్పడంతో ఆమె నిరసన విరమించుకున్నారు.

పోగొట్టుకున్న రూ.34 వేలు బాధితులకు అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని పనిగిరి రామస్వామి గట్టువద్ద నివాసం ఉంటున్న ఆవుల శంభయ్య లక్ష్మి దంపతులు బుడుబుక్కల కులానికి చెందిన వీరు భిక్షాటన కోసం మేడారం జాతర వీరభద్ర స్వామి దేవాలయం భద్రాచలం ప్రాంతాలలో భిక్షాటన కోసం వెళ్లినట్లు సిఐ చరమంద రాజు తెలిపారు. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో కోదాడ నుండి మిర్యాలగూడ వెళ్లే మిర్యాలగూడ ఆర్టీసీ డీలక్స్ బస్సు టీఎస్, 05 Z 20217 నెంబర్ బస్సులో ఎక్కారు హుజూర్‌నగర్‌లో దిగారు. వీరి డబ్బులు ఉన్న సంచిని బస్సులో మరచిపోయారు. ఈ విషయం గమనించి నైట్ పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న ఏఎస్ఐ రమేష్ కానిస్టేబుల్ సత్యనారాయణ హెూంగార్డులు చిన్నప్ప గోపయ్యలకు విషయం తెలియజేశారు. వారు వెంటనే స్పందించి మిర్యాలగూడ డిపోకు ఫోన్ చేసి డ్యూటీలో ఉన్న ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు తెలిపారు. బస్సు డ్రైవర్ వీరు మరిచిపోయిన సంచిని దుస్తులను మరియు 34 వేల రూపాయలను గుర్తించి మిర్యాలగూడ డిపోలో అప్పచెప్పారు. గురువారం సీఐ చరమందరాజు



ఎస్సై ముత్తయ్య ఏఎస్ఐ రమేష్ ఏఎస్ఐ బలరాంరెడ్డి చేతుల మీదుగా నగదు 34 వేల రూపాయలను ఆవుల సంబయ్య లక్ష్మీ దంపతులకు అందజేశారు. సమస్ఫూర్తిగా వ్యవహరించి నగదు తిరిగి తీసుకువచ్చిన ఏఎస్ఐ రమేష్ కానిస్టేబుల్ సత్యనారాయణ హెూంగార్డు చిన్నప్ప గోపాలును సిఐ చరమందరాజు ఎస్సై ముత్తయ్య అభినందించారు.

సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేయాలి

- ఏఐకేఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-హుజూర్ నగర్



ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందువలన రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయాలని ఏఐకేఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి అందజేశారు. అనంతరం ఏఐకెఎమ్ఎస్ జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర జిల్లా స్థాయిలో ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక నిర్దిష్టంగా ప్రకటించలేదన్నారు. హుజూర్‌నగర్ డివిజన్లో ఎక్కువగా వరి ధాన్యం, కొన్ని మండలాల్లో పత్తి, మిర్చి వంటి పంటలు పండిస్తున్నారన్నారు. రైతులకు కావలసిన వరి పత్తి మిర్చి విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రైవేట్ డీలర్ల దగ్గర కొనుగోలు చేసి మోసపోయే అవకాశం ఉందన్నారు. కాబట్టి విత్తనాలను పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు అదే విధంగా సేంద్రియ ఎరువులుగా ఉపయోగపడే పిల్లి పెసర జనము లాంటి విత్తనాలు కూడా కొరత ఉందన్నారు ప్రభుత్వం వెంటనే గమనించి పూర్తిస్థాయిలో విత్తనాల సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు నూకలచంద్రం సైదులు వి నరసింహారావు గండు వెంకన్న సాంబయ్య కోడి సైదులు లక్ష్మయ్య శ్రీను కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ బడుగుల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట



మాజీ రాజ్యసభ సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శాలువాతో సన్మానించి వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బడుగుల లింగయ్య తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పేరుమాల్ల అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ తాహెర్ పాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నాయకులు ఆకుల లవకుశ, బండారు రాజా, మద్ది శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ సలీం, రాజు యాదవ్, సయ్యద్, దేశగాని శ్రీనివాస్ గౌడ్, షేక్ రఫీ, సిహెచ్ మీనయ్య, దైద కృష్ణ, యాట రాజు, జిల్లా నాయకులు పట్టణ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్

నవతెలంగాణ-కోదాదరూరల్



మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. గురువారం పట్టణ అధ్యక్షుడు సన్నీరు మురళి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ మున్నూరు కాపు సీనియర్ నాయకులు పార సీతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపులు రాజకీయంగా చైతన్య వంతులు కావాలన్నారు. అదేవిధంగా హుజూర్నగర్ ,కోదాడ ,సూర్యాపేట, తుంగతుర్తి నాలుగు నియోజకవర్గాల నుండి 12 మంది సభ్యులతో అడక్ కమిటీ ఏర్పాటు చేసుకొని వారి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షుని ఎన్నుకోవాలని తెలిపారు. మున్నూరు కాపు సీనియర్ నాయకులు పారా సీతయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు బిడ్డలు నా కుటుంబ సభ్యులు గ్రామస్థాయి నుండి పటిష్టంగా రాష్ట్ర స్థాయికి ఎదగాలని గ్రామాలలో అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకొని కలిసికట్టుగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపులను గెలిపించి తమ ఉనికిని చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, ఉపేందర్, బండ్ల కోటయ్య, కొర్లపాటి బుచ్చి బాబాయ్ ,కాసర్ల శీను ,కంబాల ప్రసాద్ ,పొనుగోడు సైదులు, పొట్ట కిరణ్ , కొవ్వూరి కొండలు, గంట శీను, రాయల సతీష్ ,మిర్యాల నాగేశ్వరావు, కొవ్వూరు వెంకటరావు, చింతలపాటి శేఖర్, శాఖమూడి కేశవులు, చాప గోవిందు, పసుపులేటి బుజ్జి, ధూళిపాల మోహన్ నరసింహారావు, చింతలపాటి సతీష్, వీరన్న వీరాంజనేయులు, ధూళిపాల ధనుంజయ నాయుడు, ధూళిపాల శ్రీనివాసరావు కోల నాగేశ్వరావు కోళ్లపాటి వెంకటేశ్వర్ రావు నామ నాగేశ్వరావు రామిశెట్టి రామయ్య పాల్గొన్నారు.

ఎంజీఎఫ్ ఫౌండేషన్ ద్వారా రూ.50 వేల సాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిది ,లోని మూడవ వార్డులో నివాసం ఉంటున్న పేదింటి ఒంటరి మహిళ కాజా బేగం కుమార్తె ఎస్ కె జహీన్‌కు ఏం జి ఎఫ్ బ్రాంచ్ మేనేజర్ నరేష్ అందించిన చెక్కును మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి గురువారం ఎస్కే జహీన్ కు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంజి ఫౌండేషన్ పేద కుటుంబాలలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతి నెల 1500 చొప్పున సంవత్సరానికి 18000 అందజేస్తున్న సంస్థ వారు ఇప్పుడు సింగిల్ విండో డాటర్ స్కీమ్ కింద వివాహ కార్యక్రమానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరేష్ రాజేష్ పాల్గొన్నారు.

వాహనాల వేలం ద్వారా ఎక్సైజ్ శాఖకు 2.95 లక్షల ఆదాయం : ఎక్సైజ్ సిఐ రజిత

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన 12 వాహనాలను ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం వేలంపాట నిర్వహించినట్లు తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు.ఈ మేరకు కార్యాలయంలో 12 వాహనాలకు వేలంపాట నిర్వహించగా కేవలం ఎనిమిది వాహనాలు మాత్రమే వేలంపాటలో పలువురు దక్కించుకున్నట్లు తెలిపారు.దీంతో ఎక్సైజ్ శాఖకు 2.95 లక్షలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సీఐ మల్లయ్య ఎస్ఐలు మూర్తి,జయప్రకాష్ లతోపాటు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పై ఇంటింటి సర్వే

నవతెలంగాణ-తుంగతుర్తి



గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ జలం అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమయ్య అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరా సమగ్ర సర్వేపై అంగన్వాడి టీచర్లకు ,ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించి మాట్లాడారు.మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో ఏ మేరకు అమలు అవుతుంది.ఇంటింటికి నల్లా కలెక్షన్ ఉందా? పైపులైన్లు ఎలా ఉన్నాయి? ట్యాంకు నీరు ఏ మేర నల్లాల ద్వారా ఇళ్లకు చేరుతుంది.వాటిని ప్రజలు ఏ మేరకు వినియోగిస్తున్నారు. ఒక్కొక్క ఇంటికి ఎన్ని లీటర్ల నీరు అందిస్తున్నారు.ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా? ఈ పథకం నిర్వహణపై ప్రజలు సానుకూలంగా ఉన్నారా? తదితర అంశాలను అన్ని గ్రామ పంచాయతీల్లో మిషన్ భగీరథ యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి అందించాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లో శానిటేషన్ పూర్తిచేయాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ కళమ్మ భాగ్యమ్మ, ఉమ, ఆశా కార్యకర్తలు రమ, పద్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో కూడినది న్యాయవాద వృత్తి

- జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

నవతెలంగాణ-హుజూర్నగర్



న్యాయవాద వృత్తి బాధ్యతగల వృత్తి అని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య ఆధ్వర్యంలో నూతన అడ్వకేట్ జుట్టు కొండ సంధ్య న్యాయవాదిగా పరిచయం చేసుకున్న సందర్భంగా కోర్టు హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంకిత భావంతో పనిచేసి రాణిస్తే న్యాయవాద వృత్తిలో అనేక విజయాలు సాధించవచ్చని జిల్లా మరియు హైకోర్టు మరియు సుప్రీంకోర్టులో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని ఆయన తెలియజేశారు. న్యాయవాదులు వృత్తిపరంగా నూతన చట్టాల పట్ల అవగాహన పెంపొందించు కోవాలన్నారు. అప్పుడే వృత్తిలో మంచి గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నట్టే సత్యనారాయణ గోపాల కృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, జాయింట్ కార్యదర్శి నగేష్ రాథోడ్ దిద్దకుంట్ల నారాయణరెడ్డి, శ్రీనివాస రావు, జట్టుకొండ సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి శంకర్ కొట్టు సురేష్ నాగార్జున నరేందర్ వెంకటేష్ సైదా హుస్సేన్ రాములుపాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో గ్రామ పంచాయతీ సిబ్బంది

- సిబ్బందికి జీతాలు లేక ఐదు నెలలు

నవతెలంగాణ-కోదాదరూరల్



గ్రామపంచాయతీసిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు నాలుగు నెలలుగా రాకపోవడంతో కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో 16 గ్రామ పంచాయతీలకు గాను సుమారు ఎన్ఎమ్ఆర్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది 84 మంది వున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలు అనేకం పరిష్కరిస్తూ పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం ఏంటని గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలను మంజూరు చేయాలని కోరుతున్నారు.

జీతాలు ఇప్పించండి సారు.:

లింగయ్య తొగర్రాయి గ్రామం పంచాయతీ సిబ్బంది ఎన్ఎంఆర్

గత నాలుగు నెలల నుండి జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాము. మా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి జీతాలు ఇప్పించి మా కుటుంబాలను కాపాడాల్సిందిగా కోరుతున్నాం.

మినీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చివ్వెంల

2024- 25 విద్యా సంవత్సరానికి గిరిజన బాలికలకు ఒకటో తరగతిలో జిల్లాలోని మినీ గురుకులం చివ్వేంల యందు ప్రవేశం కొరకు అర్హులైన సంబంధిత మండలానికి చెందిన గిరిజన బాలికల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్గొండ రిజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి కె సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మినీ గురుకులం చివ్వేంల యందు ఒకటో తరగతిలో 30 సీట్లు, ఐదో తరగతిలో 9 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మినీ గురుకులంలోని బోధనా భాష ఆంగ్లం, రెండో తరగతి నుండి ఐదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.. దరఖాస్తు చేసే అభ్యర్థులు ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డ్, పాస్ ఫోటోలు (2) కుల ఆదాయ ధ్రువీకరణ పత్రములతో సంబంధిత మినీ గురుకులం చివ్వేంల ప్రధానోపాధ్యాయులు ఈనెల 18 సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని చెప్పారు. అడ్మిషన్ ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా ఈనెల 21 న అడ్మిషన్ కమిటీ సమక్షంలో ఎంపిక జరుగుతుందని వెల్లడించారు. సంబంధిత మండలానికి చెందిన అభ్యర్థులు లేని యెడల పరిసర మండలాల అభ్యర్థులకు అవకాశం కల్పించనున్నట్టు తెలిపారు.

పాపను హత్య చేసిన నిందితుడు అరెస్టు



- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఐలాపురం గ్రామంలో ఈనెల 11న 22 నెలల పసిపాపను చంపిన నిందితుడిని అరెస్టు చేసినట్లు సూర్యాపేట డీఎస్పీ రవి తెలిపారు. గురువారం స్థానిక విలేకర్లకు ఆయన వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలోని గుండారం గ్రామానికి చెందిన బొల్లెంక అరవింద రెడ్డి అదే గ్రామానికి చెందిన వివాహితురాలు రమ్యతో ఒక సంవత్సరం నుంచి వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. రమ్య తన భర్తతో 7 నెలల క్రితం గొడవపడి ఇద్దరు కూతుర్లను తీసుకొని తల్లిగారి ఊరైన సాటాపూర్ కు వెళ్లి అక్కడే ఉంటుంది.` 20 రోజుల క్రితం అరవింద్ రెడ్డి తన మోటార్ సైకిల్ పై సాటాపూర్ వెళ్లి రమ్య ఆమె ఇద్దరు కూతుర్లను తీసుకొని ఐలాపురం గ్రామానికి వచ్చి పరకాల పరుశరాములు ఇంట్లో ఒక రూమ్ అద్దెకు తీసుకోని ఉంటున్నారు. అరవింద్ రెడ్డి రమ్య తో ఏకాంతంగా గడపడానికి చిన్న కూతురు మహాన్వి అడ్డుగా ఉందనే కారణంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పాపను కొట్టడం గిచ్చడం సిగరెట్లతో కాల్చడం వంటివి చేసేవాడు. ఈ నెల 11 న రమ్య స్నానానికి వెళ్ళిన సమయంలో మహాన్వి ని కూలర్ పై కూర్చోబెట్టి కిందకు నెట్టి వేయగా బలమైన గాయం కావడంతో స్పృహ కోల్పోయింది. రమ్య స్నానానికి వెళ్లి రాగానే అరవింద్ రెడ్డి మహాన్వి మెట్లపై నుంచి కింద పడిందని అబద్ధం చెప్పి సూర్యాపేటలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించి పాప చనిపోయిందని చెప్పారు. పాపను ఐలాపురం తీసుకొచ్చి అక్కడి నుంచి అరవింద్ రెడ్డి తప్పించుకొని పారిపోయాడు. గురువారం ఐలాపురం గ్రామానికి అరవింద్ రెడ్డి మధ్యాహ్నం వచ్చి తన మోటార్ సైకిల్ తీసుకుపోతున్న సమయంలో సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసును చేదించడంలో సహకరించిన చివ్వేంల ఎస్సై వెంకట్ రెడ్డి, ఏఎస్సైలు వెంకన్న, నర్సయ్య, హెడ్ కానిస్టేబుల్ గోవర్ధన్, యాదగిరి ని అభినందించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాల్ల అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మలేరియా మాసోత్సవ అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటలో మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది , ఆర్పీల బాధ్యత ప్రధానమైనదని పేర్కొన్నారు. 48 వార్డుల్లో ప్రతి కాలువలు ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను ప్రజలు శుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహనను కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడేగా మున్సిపాలిటీ నిర్వహించడం జరుగుతున్నదని కావున శానిటేషన్ సిబ్బంది గానీ ఆర్పీలు గాని ప్రతి శుక్రవారం ప్రతి ఇంటికి వెళ్లి వారి వారి ఇండ్లలో ఉన్న పరిసరాలను పరిశీలించి శుభ్రపరుచుకునే విధంగా చూడవలసిన బాధ్యత వారిపై ఉందని చెప్పారు. కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సిబ్బంది బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిఎంసి శ్వేత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, అసిస్టెంట్ ఎస్సై సతీష్, రాజీవ్ నగర్, గిరి నగర్, అంబేద్కర్ నగర్ లలో గల ప్రాథమిక ఆరోగ్య సెంటర్ల డాక్టర్లు రమ్యహరీష్,శేషాంక్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కోదాదరూరల్: వర్షాకాలం వస్తున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాబోయే వర్షాలకు పైప్ లైన్లు లీకై అపరిశుభ్ర నీరు తాగడం మూలంగా వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు తగు చర్యలను చేపట్టాలని, అదేవిధంగా దోమల నివారణ కోసం చిన్న చిన్న నీటి గుంటలను పూడ్చి వేసి నీటి నిల్వలు లేకుండా చేయాలని, మురుగు కాలువలను శుభ్ర పరచాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో హిమం, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, వైద్యాధికారులు ,కార్యదర్శులు స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు, పాటించ వలసిన చర్యలు గురించి అవగాహనకు సంబందించి గురువారం సమావేశం నిర్వహించారు. వర్షా కాలం ప్రారంభం అయిన నేపథ్యంలో అంటు వ్యాధులు రాకుండా ప్రజలు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు కమిటీ సభ్యులను కోరారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా నిర్వహించి ఇండ్లలో ఉన్న పాత వస్తువులు, టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్లలో వర్షం నీరు నిల్వ ఉండడం వంటివి లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, మహిళా పొదుపు సంఘాల సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
3
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com

శ్రీరామ కూరగాయల మార్కెట్ అధ్యక్షునిగా దేప రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ నూతకమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దేప రాజు, ఉపాధ్యక్షునిగా పిల్లలమర్రి జగదీశ్, బొబ్బిళ్ల కాళేశ్వర్, ప్రధానకార్యదర్శిగా షేక్ మునీర్‌పాషా, కార్యదర్శిగా యాట రాజు, కోశాధికారిగా అబ్దుల్ రషీద్, సాంస్కృతిక కార్యదర్శిగా పాశం వెంకటేశ్, ప్రచార కార్యదర్శిగా కొడాలి దిలీప్‌కుమార్, గౌరవ అధ్యక్షునిగా పిల్లలమర్రి యాదగిరి, పల్చం రాములు, నిమ్మల మల్లేశ్, గుండ్ల శంకరయ్య ఎన్నికయ్యారు.

తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-భువనగిరి

తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర శాసనమండలిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీన్మార్ మల్లన్నను గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరై తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీ, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్, డీఈఓ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ విద్యార్థినులు బి.వైష్ణవి, ఎం.అక్షరలు 2024 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించి మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. గురువారం భువనగిరిలో రెడ్‌క్రాస్ సొసైటీ వారు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబర్చిన వైష్ణవి, అక్షరలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేసి, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. తమ పాఠశాలలో 2024 పదో తరగతి బ్యాచ్‌లో వైష్ణవి, అక్షరలు 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబర్చినందుకు ఆనందం వ్యక్తంచేశారు. ఐఐటీ ఫౌండేషన్ కోర్సులో విద్యార్థులు ప్రతిభ కనబర్చుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్లను నిరోధించి నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో జగన్ మోహన్ ప్రసాద్‌కి ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా వివిధ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విద్యార్థి తల్లిదండ్రులను బెదిరించి విక్రయిస్తున్నారని, దీనిపై ప్రభుత్వ అధికారులు చట్ట విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై ప్రత్యేక నిఘా పెట్టి వసూళ్లకు పాల్పడిన పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి ఎండి. మసూద్, అసెంబ్లీ అధ్యక్షులు బోల్లేపల్లి వినయ్, భువనగిరి మండల అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, పట్టణ కార్యదర్శులు ఎండి అసద్, కార్తీక్‌లు ఉన్నారు.



బొడ్రాయి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి వార్షికోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, మాజీ సర్పంచ్‌లు అంతటి పద్మ రమేష్, గంప రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్, గోగు హరి ప్రసాద్, తదితరులున్నారు.



డప్పు కళాకారులకు డప్పులు బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గోశిక రుశాంత్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రుశాంత్ తండ్రి గోశిక వెంకటేశ్వర్లు అంబేద్కర్ యువజన సంఘం డప్పు కళాకారులకు 22 డప్పులను బహూకరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లులను శాలువ కప్పి ఘనంగా సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, కళాకారులు తదితరులు ఉన్నారు.

ఉత్తరాఖండ్‌లో అండర్ 17 రెజ్లింగ్ పోటీలు

- తెలంగాణ అమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల మహేష్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జాతీయ రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తరాఖాండ్‌లో జరిగే అండర్ 17 నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆసక్తిగల క్రీడాకారులకు తెలంగాణ అమెచూర్ రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు పూర్తి వివరాలకు 9290895585 నంబరుకు సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యేకు శ్రీ కనకదుర్గ వార్షికోత్సవ ఆహ్వానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఈ నెల 15 నుండి 18 వరకు జరగనున్న శ్రీ కనకదుర్గా మాత వార్షికోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఆలేరు ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్, కౌన్సిలర్ బేతి రాములు, నీలం వెంకటస్వామి, అంగడి ఆంజనేయులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌కేవీ విద్యార్థికి కలెక్టర్ సత్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గత మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థి దొంతిరి శివకార్తీక్ రెడ్డిని, జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే మేమేంటో అవార్డునిచ్చి సత్కరించారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నర్సింహరెడ్డి అధ్యక్షతన డా పోరెడ్డి రంగయ్య సమన్వయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గంగాధర్, జిల్లా విద్యాశాఖాధికారి డా కె నారాయణరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ రావుల మహేందర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త సద్ది వెంకట రెడ్డి, దిడ్డి బాలాజీ పాల్గొన్నారు.



చౌటుప్పల్ ఫంక్షన్‌హాల్స్ ఓనర్స్ నూతనకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ఫంక్షన్ హాల్స్ ఓనర్స్ గురువారం పట్టణకేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనకమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా సుర్కంటి మహేందర్‌రెడ్డి, అధ్యక్షునిగా దాచేపల్లి రాజు, ఉపాధ్యక్షునిగా ఎలమోని ఆగయ్య, సప్పిడి సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శిగా తాళ్లపల్లి సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా పాలడుగు వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా మారుపాక సైదులుగౌడ్, వినుగొండ సత్యనారాయణ, చెరుకు సత్యనారాయణగౌడ్, రిక్కల మహేందర్‌రెడ్డి, పొడుగు బిక్షపతి, పాలకుర్ల గిరి, గుంటూరి సుబ్రహ్మణ్యం, గట్టు సాయికిరణ్, కడగంచి శ్రీశైలం ఎన్నికయ్యారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో డిఎంఎఫ్‌టి నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్ నిర్మాణ పనులు, ఆలేరు మండల ఎంపీపీ గంధమల్ల అశోక్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రారాజు వెంకటేశ్వరరాజ్, స్థానిక ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్, పాల సంఘం చైర్మన్ మైదము రంగయ్య,మాజీ సర్పంచ్ దూసరి విజయ, దూసరి మురళీధర్ గౌడ్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శశికాంత్ గౌడ్, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-బొమ్మలరామరం

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అన్నారు. గురువారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కార పనులను పరిశీలించారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను సరిచేయాలని, పెండింగ్ లేకుండా ఎలాంటి తప్పులు లేకుండా వేగవంతంగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ విజయ రామారావు, కంప్యూటర్ ఆపరేటర్ బాలు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సునీతకు సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్‌లోని కేసీఆర్ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్త విలాసాగర్ రేణుక డబల్ బెడ్ రూమ్ నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రత పూజలో ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువాతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, ఎ ఎం సి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుతటి అంజన్ కుమార్, సీసా సత్తయ్య గౌడ్, ఎండి ఫయాజ్, గట్టు రాజు, డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-రామన్నపేట

ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులన్నింటిని తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ మండల విభాగం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలలో భాగంగా జీరో కరెంటు బిల్లు, గ్యాస్ సబ్సిడీ పెండింగు దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మిర్యాల రాజ్ కుమార్, జంగిలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, కార్యదర్శులు గన్నెబోయిన మధు, రావుల నరేష్, ఏనుతుల సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం, సీనియర్ నాయకులు రాపోలు రమేష్, జంగిలి నరేందర్, బండమీది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు

- కొల్లు నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



నవతెలంగాణ-వలిగొండరూరల్

మత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో హత్యకు గురైన కొల్లు నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి సభ గురువారం చేగూరి పాపయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి గోదా శ్రీరాములు సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్గొని గ్రామంలో స్తూపం ఆవిష్కరించి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హత్యకు గురిఅయిన నర్సిరెడ్డి హత్యకు కారకులైన వారికి శిక్ష విధించాల్సిన అవసరం ఉందని అన్నారు. నర్సిరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరి రెడ్డి అనుచరులుగా ఉండి రైతుల కు ట్రాన్సుఫార్మర్లు, నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించారని అన్నారు. గ్రామంలో పక్కా రోడ్లు కోసం కృషి చేశారని అన్నారు. గ్రామంలో మండలంలో పార్టీ కోసం నిర్మాణం చేయుటకు కార్యకర్తలని సంసిద్ధం చేశారని అన్నారు. మోడీ మత రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని పలు రాష్ట్రాలలో ఆర్ఎస్ఎస్, బిజెపి కార్యకర్తలు సామాజిక కార్యకర్తలపై దాడులు, హత్యలు చేస్తున్న చర్యలు తీసుకోవటం లేదన్నారు. మత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ సమ సమాజం నిర్మాణం కోసం నర్సిరెడ్డి అంకితభావంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, నర్సిరెడ్డి భార్య కుమారులు ఇందిర, శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,సల్వాద్రి రవీందర్,నరిగే యాదయ్య, మచ్చ లక్ష్మీనారాయణ, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, రాచమల్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బోగా కిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతూ నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండటంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ సోమవారం భోగ కిష్టయ్యను పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరటి రమేష్, కూనూరు ఐక్కులు, కూనూరు రాజు, గోగు సతీష్, బద్దుల మహేష్, గోగు సాయి, చలమల్ల రాజు, బి ఎస్ యాదవ్, ఎస్కే మొహిన్, తదితరులు ఉన్నారు.

రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శికి నివాళులు

నవతెలంగాణ-రాజాపేట

రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ సంస్మరణ సభ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా రైస్ సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లూరి రాజయ్య, రాజపేట మండల రైతు సంఘం అధ్యక్షులు ఒగ్గ కరుణాకర్ యాదగిరిగుట్ట మండల రైతు సంఘం అధ్యక్షులు బోదాసు స్వామి భువనగిరి మండల రైతు సంఘం నాయకులు సోమన ఐలయ్య, వెంకట్ రెడ్డి నర్సింలు పాల్గొన్నారు. రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ కూడా ఈ సమావేశంలో జరిగింది. ఎటువంటిషరతులు లేకుండా తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసారు. రైతుల అకౌంట్లో రైతుబంధు సహాయాన్ని జమ చేయాలని కోరారు. నకిలీ విత్తనాలను, ఎరువులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ తీర్మానం చేసారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా మొదలయ్యాయి. ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాయంకాలం సమయంలో హనుమాన్ చాలీసా పారాయణం గోవింద నామాల పారాయణం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం రుత్విక్ వరుణం అఖండ స్థాపనం అంకురారోపణం అగ్ని ప్రతిష్టాపనం వాస్తు హెూమం ఆలయ బలిహరణ నీరాజనం తీర్థ గోష్టి కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం జరగనుందని అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం రథోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

టంగుటూరు జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా రమాదేవి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాజపేట మండలం రఘునాథపురం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఆలేరు పట్టణానికి చెందిన కోడం రమాదేవి ఆలేరు మండలం టంగుటూరు జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్‌గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతామన్నారు. తోటి ఉపాధ్యాయులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com

ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ప్రమోషన్ బదిలీలలో భాగంగా భువనగిరి మండలం అమ్మాపురం నుండి ఆలేరు మండలంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొలనుకొండ గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించిన పాల్వాయి వెంకటయ్యకు, ఇన్చార్జ్ హెచ్ఎం పచ్చిపాల మల్లయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య , ఉపాధ్యాయ బృందం స్వాగతం పలికారు.

తహశీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం, బీబీనగర్ మండల తహశీల్దార్ కార్యాలయాలను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధరణి దరఖాస్తుల పరిష్కార పనులను పరిశీలించారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా క్లియరెన్స్ వేగంగా జరుగాలని తహశీలుదార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో బొమ్మలరామారం తహశీలుదార్ పి శ్రీనివాస్, బీబీనగర్ తహసీల్దార్ మంతపురపు శ్రీధర్, డిప్యూటీ తహశీలుదార్ భగత్‌లు ఉన్నారు.

అందరం కలిసి ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

- గుడులను నిర్మించుకుంటున్న స్ఫూర్తితోనే పాఠశాలలకు సహాయం అందించాలి
- బడిబాట కార్యక్రమాలు వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు అందరూ కలిసి బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరముందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుబ్బాక, రామన్నపేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన పాఠ్యపుస్తకాలు, యూనిఫారంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కనిపించిందన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన సందర్భంగా తెలిపారు. దుబ్బాక పాఠశాలలో వంద మంది విద్యార్థుల నమోదును తీసుకొస్తే ఇద్దరు విద్యా వాలంటీర్లను తన సొంత నిధులతో నియమిస్తానని ఆయన తెలిపారు. రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులకు స్టెంత్ పెంచితే నలుగురు విద్య వాలంటీర్లను ఇస్తానని ఆయన తెలిపారు. గ్రామాలలో దేవాలయాలు నిర్మించుకుంటున్నట్లుగానే అదే స్ఫూర్తితో పాఠశాలలు బలోపేతం చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యంత నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలను ఉపాధ్యాయులు ఉన్నత విద్యను అభ్యసించిన వారిని, సరైన శిక్షణ పొందినవారని, తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఉద్దీపన కార్యక్రమాన్ని కూడా మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, స్థానిక ఎంపిపి పూస బాలమణి బాల నరసింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్ మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మండల విద్యాధికారి శ్రీధర్, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంపీటీసీలు మాదూరి జ్యోతి రామచంద్రరావు, ఎండి రేహాన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, గోదాసు పృథ్విరాజ్, గుత్త నరసింహారెడ్డి, మోటే రమేష్, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, బండమీది స్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు దోపిడీని అరికట్టండి

- అడ్మిషన్ ఫీజు పేరిట రూ.3,500 వసూలు
- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలో విద్యా వ్యాపారం జోరుగా కొనసాగుతున్నదని జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్య శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దోపిడికి అదుపు లేకుండా పోయిందన్నారు. పాఠశాలలో చేరే విద్యార్థి అడ్మిషన్ పేరిట రూ.3,500 వసూలు చేయడంమే కాక పాఠశాల ఫీజుల పేరిట లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాక వారి పాఠశాలలో చదివే విద్యార్థులకు వారి పాఠశాలలో నే టెస్ట్ బుక్స్ కొనాలని నిబంధనలు పెడుతున్నారని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్దం రాజు, నరేష్, గంగాధర్, హరి గౌడ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించడం పట్ల అభిమానుల పాదయాత్ర



- సూర్యపేట నుండి యాదాద్రి వరకు పాదయాత్ర

నవతెలంగాణ-సూర్యాపేట

శాసనసభ్యులుగా ముచ్చటగా మూడు సార్లు గెలుపొంది.. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అభిమానులు సూర్యాపేట నుండి యాదాద్రి వరకు పాదయాత్ర చేపట్టారు. తాము అనుకున్న కల సాకారవ్వడంతో మొక్కులు చెల్లించుకునేందుకు యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి సన్నిధికి గురువారం ఉదయం స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాలినడకన యాదాద్రికి బయలుదేరారు. పాదయాత్రగా తరలివెళ్లిన వారిలో జగదేష్ రెడ్డి అభిమానులు తిప్పని సుధీర్ రెడ్డి, యలక హరీష్ రెడ్డి, వై. కౌశిక్ రెడ్డి, సందీప్ రెడ్డి, నవీన్ రెడ్డి, జాన్ రెడ్డి, స్టాలిన్, శ్రీను, పృథ్వి, వేణు లతో పాటు మద్దికుంట్ల చింటూ, ప్రశాంత్ తదితరులు వున్నారు.

అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను చేయాలి

నవతెలంగాణ-చండూరు



మున్సిపల్ పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయి సుమారు పది నెలలు కావస్తున్న ఏక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. రోడ్ల వెడల్పు, డ్రెయినేజీ పనులు మొదలుపెట్టి అసంపూర్తిగా ఆగిపోయి ప్రయాణికులు, బాటసారులు, స్థానిక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వచ్చినప్పుడు డ్రెయినేజీలోకి నీరు వెళ్లకుండా రోడ్ల మీద నే నిలిచి చెరువులను తలపిస్తున్నాయని వాపోయారు. దీని వల్ల ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మార్కెట్ వద్ద వేసిన కంకర వల్ల వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వర్షాకాల సీజన్ కారణంగా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పనులను పూర్తి చేయాలని కోరారు. కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం పనులు చేయడం వల్ల రోడ్డు సమాన భాగాలు చేయకుండా, కొన్ని ప్రాంతాల్లో తన ఇష్టానుసారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల వెడల్పు 100 ఫీట్లు విండే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, బోడ ఆంజనేయులు, బూతురాజు శ్రీహరి, తడకమల శ్రీధర్, సోమ శంకర్, బొబ్బిలి శివ, దుస గణేష్, దోటి శివ, ఈరిగి ఆంజనేయులు, గండు శ్రీకాంత్, భూతరాజు స్వామి, దోటి కిరణ్ యాదవ్, కటికం నరేష్, చెరుపల్లి కృష్ణ, గండూరి మల్లేష్, సోమ రాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై స్పందించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ జెడ్పీదావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తిమ్మాపురం నుండి సంఘం వరకు రోడ్డు నిర్మాణం, వెడల్పు కార్యక్రమం త్వరలో టెండర్ ప్రక్రియ ద్వారా ప్రారంభం కానున్నాయని ఏయి మహేష్ తెలిపారు. పోలీస్ మైనింగ్ తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సారెస్పీ కాలువ గుట్టలను అక్రమంగా తవ్వకుండా ప్రభుత్వ పర్మిషన్ లేకుండా తవ్విన మట్టిని తరలించిన వారిపై వారిపై చర్య తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి పర్మిషన్ తీసుకుంటే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని సూచించారు. ఎంపీటీసీలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వివరణ అడిగారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం నుండి వచ్చిన గొర్రెలు ఎన్నని ఎంతమంది లబ్దిదారులు పొందాలని ఇంకా పొందని వారు డీడీలను క్యాన్సిలేషన్ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ పథకం ద్వారా గ్రామాల్లో అర్హులైన వారు ఎంతమంది లబ్ది పొందుతున్నారని ఇంకా అర్హులైన వారు గుర్తించి సరే నేసేం చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వర్షాకాలం రిత్యా గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం వంటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీలు ఇది చివరి సమావేశమని ఇంతవరకు సహకరించిన అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అధికారులు ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై దృష్టి సారించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అప్పుడే అధికారులకు ప్రత్యేక గౌరవం దక్కుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని ఎంపీడీవో సందీప్ ఇది శాఖలో చెందిన అధికారులు ఐబిడిఈ పిచ్చయ్య ఏలు మహేష్ ఆరే జలంధర్ డాక్టర్ మణిదీప్ అర్జున్ ఏపీ మల్లేష్ ఏపీవో ఉపేందర్ ఏవో శశిధర్ రెడ్డి వివిధ శాఖలకు చెందిన అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే సరైన విద్య

- ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య

నవతెలంగాణ-చండూరు

సర్కారు బడిలోనే సరైన విద్య ఉంటుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య అన్నారు. గురువారం గట్టుప్పల మండలంలోని తేరటుపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు,



దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు పంపి లక్షలు ఖర్చులు పెట్టి పిల్లల భవిష్యత్తును ఆగం చేయొద్దని, ప్రైవేటు పాఠశాలలో అరకొర చదువులు చదివిన ఉపాధ్యాయులతో విద్య నేర్పుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్య బీఈడీ పూర్తి చేసిన ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారని, పిల్లలకు సరైన విద్య అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సింగం రేణుక, వెలుగు సిసి అండాలు, ఉపాధ్యాయులు లచ్చిరాం నాయక్, నరసింహ, మల్లేష్, వెంకటేశ్వరరావు రాణి పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మంద ఆమోక్, ఉపాధ్యక్షులుగా వరి కప్పుల సైదమ్మ శోభన్ బాబు కార్యదర్శిగా గంధం సైదులు సహాయ కార్యదర్శిగా గంజి బిక్షం కోశాధికారిగా టి. శ్రీనివాస్ రెడ్డి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రూప్లా, బుచ్చయ్య, నాగయ్య, సైదులు, మహేష్, కిషన్, సైదా, శివ, దావీద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం



- సాయిబాబా ఆలయ ట్రస్ట్ కమిటీ నూతన చైర్మెన్ కర్నాటి రవి కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని సాయిబాబా ఆలయం కమిటీ చైర్మన్ కర్నాటి రవి కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఆలయం లో జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం జరిగే అన్నదానం కార్యక్రమం దాతల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులకు, దాతలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, సభ్యులు బెలిదె శ్రీనివాసులు, గజ్జల రవీందర్, పటేల్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటలపోటీలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యుత్ శాఖ ఉద్యోగులకు క్రీడా పోటీల నిర్వహణ వల్ల వారిలో మానసికోల్లాసం కలుగుతుందని, ఇతర జిల్లాల ఉద్యోగులతో కలిసి ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగుల మధ్య ఐకమత్యం, స్నేహభావం పెరుగుతాయని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ సిహెచ్.పాల్ రాజ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న టిజి ట్రాన్స్ కో, డిస్కమ్ ఉద్యోగుల అంతరాష్ట్ర కబడ్డీ, చెస్ టోర్నమెంట్ 2024-25 వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జూన్ 13,14 తేదీలలో నిర్వహించే ఈ క్రీడా పోటీలలో కబడ్డీ 11సర్కిల్స్, చెస్ పోటీలలో 16 టీమ్‌లు పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ డానియల్, డీఈ ఆపరేషన్ శ్రీనివాస్, హుజూర్‌నగర్ డీఈ వెంకట కిష్టయ్య, రాజశేఖర్, భీమా నాయక్, స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్, స్పోర్ట్స్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎఈసురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

సీజన్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సీజనల్ వ్యాధులకు సంబంధించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన ఇంట్లో ,పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చేసినట్లయితే డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలను నివారించవచ్చన్నారు. మురుగు గుంటలు లేకుండా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీ ఎ. అశోక్ రెడ్డి, పిహెచ్ సి డాక్టర్ నాగిని, పిడి మెప్మా శ్రీమతి రేణుక, మేనేజర్ వీరారెడ్డి, వార్డు ఆఫీసర్లు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యాలయ అధికారులు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాల వారంతపు సంత వేలం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఆదివారం నిర్వహించే వారంతా సంతకు గురువారం వేలం ఇచ్చినట్లు గ్రామ ప్రత్యేక అధికారిని ఎంపీడీవో సునీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన వేల్పుల లింగయ్య 9 లక్షల 6 వేలకు వేలం పాడి సంతను దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ వేలంతో ఈరోజు నుండి 31 మార్చి 2025 వరకు సంత అతని ఆధీనంలో ఉంటుందని అన్నారు. తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ స్థానిక ఎస్సై సైదులుతో భారీ బందోబస్తుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, గ్రామ అయితే కార్యదర్శి అనిల్ సీనియర్ పంచాయితీ కార్యదర్శి లు సుధాకర్ వెంకన్న మాజీ సర్పంచ్ మెంచు చక్రయ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

కురుమతి అబ్బయ్యకు ఘన నివాళి

నవతెలంగాణ- చండూరు



గట్టుప్పల సీపీఐ(ఎం) టౌన్ శాఖ సభ్యులు కురుమతి అబ్బయ్య గురువారం దశదినకర్మ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్బయ్య చిన్ననాటి నుండే కూలిపోరాటంలో, రైతు పోరాటాలలో అనేక ప్రజా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని అన్నారు. అబ్బయ్య మరణం పార్టీకి తీరనిలోటు గా భావించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు,వల్లూరి శ్రీశైలం, మండల నాయకులు కర్నాటి తుకారం, పెదగాని నరసింహ, టేకుమట్ల కృష్ణ, శ్రీరాముల వెంకటేశం, పర్సబోని యాదగిరి, చిక్కుల సైదులు, ఆకారపు వెంకటేశం, రేవెల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కూనూరు సుదర్శన్ గౌడ్ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబానికి గురువారం భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, బిజెపి మండలాధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శులు మిర్యాల రాజకుమార్, జంగిలి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం, ఉపాధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, కార్యదర్శులు గన్నెబోయిన మధు, సీనియర్ నాయకులు రాపోలు ఆనంద్, జంగిలి నరేందర్, రాపోలు రమేష్, రాపోలు అరవిందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com



చిట్యాల మండల వాసి శ్వేతకు పీహెచ్‌డీ పట్టా

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఉస్మానియా యూనివర్సిటీ నుండి చిట్యాల మండలం ఎలికట్టెకు చెందిన యువతీ పీహెచ్‌డీ పట్టా పొందడానికి అర్హత సాధించారు. ప్రొఫెసర్ పి.వెంకటయ్య నేతృత్వంలో చిట్యాలలో ఉంటున్న మిర్యాల వెంకటేశం కుమార్తె మిర్యాల శ్వేత బిజినెస్ మేనేజ్మెంట్‌లో పీహెచ్‌డీ పట్టాను అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను ప్రోత్సహించిన భర్త గంజి సంతోష్ కుమార్‌కు, పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మండలాపురం, చందుపట్ల, మర్రురు, గోరింకలపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ , ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మి, దాసరి వీరార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ వలిశెట్టి స్వప్న, నోడల్ ఆఫీసర్ వీరా రెడ్డి, గాదగోని కొండయ్య , దండి నాగేశ్వరరావు, బండ వెంకట్ రెడ్డి, తీగల వెంకటయ్య, కరుణాకర్ చారి, రామ్ రెడ్డి , ప్రభాకర్ , రామయ్య, సాయి తేజ, రాజు, మహేష్ ,శివ, అశోక్, శివ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

- కోర్టు కేసులకు తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలి
- సీఎం కార్యాలయ దరఖాస్తులను 15 రోజులలోగా పరిష్కరించాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ - నల్గొండ కలెక్టరేట్



పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన చాంబర్ నుండి జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లతో ధరణి, సీఎం ప్రజావాణి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధరణిలో టిఎం 33 లోకి దరఖాస్తులు రాగానే తక్షణమే నోటీసు జారీ చేయాలని చెప్పారు. ధరణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని సూచించారు. క్షేత్ర స్థాయిలో తనిఖీ తర్వాత పరిష్కరించే వాటికి క్షేత్రస్థాయికి వెళ్లి తప్పనిసరిగా తనిఖీ చేసి పరిష్కరించాలని చెప్పారు. తహసిల్దారుల లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంలో ఆర్డీవోలు పర్యవేక్షించాలని, అంతేకాక తహసీల్దారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా క్షేత్రస్థాయిలో సర్వే సమస్యలు ఉన్నట్లయితే వాటిని జాబితా రూపొందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం ప్రజావాణి దరఖాస్తుల పెండెన్సి పై ఆమె సమీక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన 15 రోజుల్లో గా పరిష్కరించాలని, అన్నిట్లో వీటన్నిటిని పూర్తిచేయాలని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తుల ను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ దినపత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తల పై రెవెన్యూ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

అలుపెరుగని ఉద్యమ కవి వేణు సంకోజు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్లగొండ సాహిత్యానికి, తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ కవి వేణు సంకోజు చేసిన సేవలు ఎనలేనివని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సృజన సాహితి ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్ర ప్రభుత్వ దాశరథి పురస్కార గ్రహీత వేణు సంకోజు సన్మాన సభకు గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సాహిత్యంలో కొత్త తరాన్ని ప్రోత్సహించడంలో వేణు సంకోజు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎన్ వి రఘువీర్ ప్రతాప్ మాట్లాడుతూ కవిగా కథకుడిగా విమర్శకుడిగా వక్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగు సాహిత్యానికిఅమూల్యమైన సేవలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ల సత్తయ్య, విశ్వం ఫౌండేషన్ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, సిలువేరు సాహితి కళా పీఠం అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి, యోగాచార్యులు, మాదగాని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ వసతి గృహాల్లో ప్రవేశాలు

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ బీసీ బాలుర, బాలికల, కళాశాల బాలికల వసతి గృహాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కోరారు. బాలురు, బాలికల వసతి గృహాల ప్రవేశానికి 3 నుంచి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులు, కళాశాల వసతి గృహాల ప్రవేశానికి వివిధ కళాశాలల్లో చదివే విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని,వివరాలకు బీసీ బాలుర వసతగృహ సంక్షేమ అధికారి పి. రామయ్య 94900 34502, బీసీ బాలికల వసతిగృహం, బాలకల కళాశాల వసతిగృహ సంక్షేమ అధికారిణి బి.లక్ష్మి 9908278985 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్య

ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువలతో కూడిన విద్యను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో రూ. 27లక్షల (ఏడబ్ల్యూపీబీ) రాష్ట్రీయ మాధ్యమిక శిక్షభియాన్ నిధుల ద్వారా నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కట్టంగూర్, నకిరేకల్ ఎంపీపీలు జెల్లా ముత్తి లింగయ్య. బచ్చులపల్లి శ్రీదేవి గంగాధర్రావు, డీఈ శైలజ ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, ఎంఈఓ మేక నాగయ్య, ఏఈ వెంకటనర్సయ్య, హెచ్ఎంలు అంబటి అంజయ్య, ఇందిరాదేవి, ఎంపీటీసీ మాద యాదగిరి, నాయకులు పెద్ది సుక్కయ్య పెద్ది యాదగిరి, చెరుకు యాదగిరి, గడుసు శంకర్ రెడ్డి, మిట్టపల్లి శివ, మాద లింగస్వామి, చెరుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.



సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని నిరసన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని అల్వాల్ పురం, తమ్మర బండపాలెం గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 365ఏ జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ నాలుగవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ మాట్లాడుతూ మా గ్రామాల వద్ద జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు నిర్మాణము చేయకపోవడం వలన మా వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా మారింది అన్నారు. సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన 5 నుంచి 6 కిలోమీటర్లు తిరిగిరావాల్సి వస్తుందన్నారు. సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయుటకు అవసరమైన భూమినీ 10 నుంచి 12 అడుగుల వరకు తాము భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం కనగాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు నిర్మించకపోతే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల దృష్టికి కూడా తీసుకువెళ్లామని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతుల ఆవేదనను పరిశీలించి సర్వీస్ రోడ్డు నిర్మించి రైతుల ఆవేదనను తీర్చగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతురాజు హరికృష్ణ, గొట్టేముక్కుల కోటినారాయణ, వేముల దాసు, అలవాల నాగేశ్వరరావు, పసుపులేటి గోవిందు, యర్ర లక్ష్మీనారాయణ, కంబాల అప్పారావు, సన్నె రామకృష్ణ, ఆలేటి వేలాద్రి తదితర రైతులు పాల్గొన్నారు.



దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవ తెలంగాణ -నకిరేకల్

హైదారాబాద్ జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి బావకొలను వెంకట్ రెడ్డి దశదినకర్మ కు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



ఉన్నత చదువులు చదివి కాంపిటేటివ్ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించి నాణ్యమైన విద్యను బోధించే ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య లభిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు .నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలన్ని బలోపేతం చేసేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ ప్రభుత్వ బడి అంటేనే ప్రజల బడి అన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 350పెంచండి పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమేష్, పంచాయతీరాజ్ డి ఈ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షులు భరత్, మాజీ సర్పంచులు దూది మెట్ల సత్తయ్య, స్రవంతి, మేతగాని కృష్ణ, మాదాసు చంద్రశేఖర్, నాయకులు సట్టు సత్తయ్య , బండ సాగర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రేగట్టి నరసింహారెడ్డి, రమేష్, ఎండి సర్వర్ అలీ, ,, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ నాగేందర్ కన్నుమూత

నవతెలంగాణ -వేములపల్లి

మండలంలోని మొలకపట్నం గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ జేరిపోతుల నాగేందర్(52) గురువారం ఆరోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. నాగేందర్ 1990లో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులుగా పని చేశారు. అప్పట్లో గ్రామాల్లో మూఢనమ్మకాలపై, నిరక్షరాస్యతపై కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మందిని చైతన్యపరిచారు. గొల్ల సుద్దులు కార్యక్రమాల్ని మొట్టమొదటగా వీరు ఆధ్వర్యంలోనే నిర్వహించారు. ఆ తర్వాత కాలంలో వార్త విలేకరిగా, నమస్తే తెలంగాణ విలేకరిగా పనిచేశారు. మండలంలో బాల కార్మికుల కోసం పాఠశాల నిర్వహించారు. నాగేందర్ మృతిపట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతదేహానికి నివాళులర్పించి జోహార్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.



వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వినతి

నవతెలంగాణ -నకిరేకల్

వికలాంగులకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 5 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని గురువారం ఢిల్లీలో కలసి వినతిపత్రం అందజేసినట్లు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు ఉన్నారు.

కనకయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రాజాపేట

టీఆర్9 న్యూస్ ఛానల్ భారత్ జయహో ప్రతినిధి రాజాపేట మండల జర్నలిస్టు ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ 6వ తేదీన మరణించగా గురువారం స్వగృహమైన కొమురవెల్లి మండలంలోని రాంసాగర్‌కు వెళ్లి వారి కుటుంబాన్ని ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ పరమర్శించి, కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోయ బాలరాజు పాకనాటి కొండల్ కోండూరి వెంకటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ వివాహ వేడుక కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కరీంనగర్ జిల్లా జమ్మికుంట సమీపంలో ఉప్పల్ వద్ద ప్రమాదవశాత్తు ఇటీవల రైలు నుండి జారిపడి తీవ్ర గాయాలు కాగా, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆలేరు పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికుడు చిందల సాయి వినయ్‌ని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరిశుద్ధ్య కార్మికుడిని పరామర్శించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గుత్త శమంతా రెడ్డి, ఏ ఎం సి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, ద్వారాపు శంకర్, శివ జుకంటి ఉప్పలయ్య, శీను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మకు చెందిన సర్వేనెంబర్ 173లో ఉన్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడిలను ధ్వంసం చేశారని, చేసిన వారిపై చర్య తీసుకోవాలని గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు. తమ పొలంలో కడిలు పగల గొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ఘటనపై కేసు విచారణ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 72 OF 2023
IN
O.S.NO. 84 OF 2018

BETWEEN:
Andem Narsi Reddy and another ...Petitioners/Plaintiffs
Thirupalli Kishtamma and others ....Respondents/Defendants

NOTICE

1. Tirupalli Sachithananda Reddy S/o. Late Bal Reddy, aged about 27 years,
2. Tirupalli Santhosha W/o. Late Bal Reddy, aged about 50 years, Both are C/o. Kotha Shankar Reddy, R/o. Koheda Village, Hayathnagar Mandal, Rangareddy District.
3. Tirupalli Somi Reddy S/o. Late Malla Reddy, aged about 45 years, R/o. Raikuntapally village, Mootakondur Mandal, Yadadri-bhongir District.
4. Yedma Balamani W/o. Ashok Reddy, aged about 50 years, Occ: House-wife, R/o. Bheemanapally Village of Pochampally Mandal, Yadadri-Bhuvanagiri District.

...Respondent/Proposed Defendant No.8 to 11

Please take notice that the above named petitioners /plaintiffs filed the above suit for Partition and Separate Possession against the above named Respondents/ Defendants. In the said suit the petitioners/plaintiffs filed above I.A.No. 72/2023 for impleading the respondents/ proposed defendants No. 8 to 11 and the above I.A posted to 27-06-2024 for your appearance. In spite of this notice if you the above named respondents/proposed defendants No. 8 to 11 fails to appear before the above said court on 27-06-2024 at 10:30 Am either in person are through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders.

(By order of the court)
Sd/- **Ch. Narendra Prasad, P.Sreedhar, Kistaiah, N.Mahender, M.Sreelatha.**
Advocates Bhongir.
Cell No. 9247121003.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : మిర్యాలగూడ గారి సమక్షంలో నల్లగొండ జిల్లా
O.S.No.05 OF 2013

మధ్యన:
గార్లపాటి రామ్‌రెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి, వయస్సు:78,వృత్తి: వ్యవసాయం, నివాసం: యాద్గార్‌పల్లి గ్రామము, మిర్యాలగూడ మండలం, నల్లగొండ జిల్లా. ...వాది
మరియు
గార్లపాటి మోహన్‌రెడ్డి తండ్రి: పాపిరెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు
టూ,
1. మందుల వసంత, తండ్రి: లేట్ మల్లయ్య,వృత్తి: గృహిణీ (ప్రతివాది నెం. 11)
2. మందుల జ్యోతి, తండ్రి: లేట్ మల్లయ్య, వృత్తి: గృహిణీ (ప్రతివాది నెం. 13)

ఇరువురు నివాసం: ఇం.నెం. 6-163,షాబ్ నగర్,మిర్యాలగూడ పట్టణం,నల్లగొండ జిల్లా. మీపై సదరు గార్లపాటి రామ్‌రెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి గారు డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు రికవరీ ఆఫ్ పొసెషన్ కొరకు మీ తండ్రి గారి మీద దావా వేసినారు. మీ తండ్రి మందుల మల్లయ్య గారు మరణించినందున వారసులుగా మిమ్ములను సదరు దావాలో వారసులుగా చేర్చమని పిటిషన్ దాఖలు చేయటం జరిగినది. సదరు కేసులో మీకు సమన్లు కోర్టు ద్వారా, రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపినసూ,అవి తామీలు కాక వాపసు వచ్చుచున్నవి. సదరు కేసు వాయిదా తేది: 19.06.2024 న కలదు. సదరు వాయిదా నాడు ఉదయం గం. 10.30 నిమిషాలకు లగాయతు సదరు కోర్టులో మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలయును. లేనిచో మీ పరోక్షములో కేసు విచారించబడును.

(కోర్టువారి అనుమతితో)
ఇట్లు
గౌరు వెంకటేశ్వర్లు
ఐ.మంజునాథ్, వీర్ల వినోద్
అడ్వకేట్స్, ఇం.నెం. 26-85, మెయిన్ బజార్, మిర్యాలగూడ.
సెల్: 9440421303, 8008688118,8688728668.
తేది:13.06.2024.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT ALER
O.S.134 OF 2020

Between:
1. Smt Varikuppala Lakshmi's (Since Died)
2. Varikuppala Vijay S/o Narsaiah @ Narsimha
3. Varikuppala Ashok S/o Narsaiah @ Narsimha
4. Varikuppala Srikanth S/o Narsaiah @ Narsimha

...Plaintiff

AND

1. Varikuppala Yadagiri, S/o Poshaiah ...Defendant

To
Varikuppala Yadagiri, S/o Poshaiah, aged about 40 years, Occ: Car Driver,R/o.8-70,Nancharipet,Chada village, Atmakoor Mandal, Yadadri Bhuvanagiri District.

...Defendant

NOTICE

That the above named plaintiff herein filed the above suit against you for Perpetual Injunction and the case is posted to Dt: 15-07-2024. There fore you are hereby called upon to appear before the Hon'ble court above mentioned on 15-07-2024 at 10.30 AM either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law in the interest of justice.

(By order of the Hon'ble Court)
Sri **R.Guru Prasad**, Advocate
3-9-59,Syead Jalal Gardens, West Marredpally, Secundherabad-500026.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నాకు అనగా ధీరావత్ శారద నా ICICI బ్యాంక్ అస్థినాపురం బ్రాంచ్ హైదరాబాద్‌కు చెందిన నా అకౌంట్ నెం. 431401500100 నా చెక్కులు నెం. 6, ది.07.01.2022 న 17,18 ది.06.05. 2021న చెక్కు నెం.20 ది.20.04.2023న పోయినవి. ఆయా సమయాలలో నేను సదరు చెక్కులను హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకొని ప్రయాణం చేసినాను. నేను నా గ్రామమైన ఏడుకోట్ల తండా మా ఇంట్లో ఆయా సమయాలలో చూసుకొనగా బ్యాగ్‌లో కనిపించలేదు. ఎక్కడ వెతికినను దొరకలేదు. ఆయా తేదిల లోనే నా బ్యాంక్ లావాదేవీలు నిలుపదల చేయాలని బ్యాంక్‌లో లెటర్ ఇచ్చియున్నాము. మరియు ఆయా తేదిలలో నెట్ బ్యాంకింగ్ ద్వారా స్టాప్ చేయడం జరిగింది.సదరు చెక్కులు ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు. ఒకవేళ ఎవరైనను వాటిని మీ స్వప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తే వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటానని ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరుస్తున్నాను.

ఇట్లు
ధీరావత్ శారద
ఏడుకోట్లతండ,మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా. సెల్:9908699365.



షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-బొమ్మలరామారం

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెండెం సాధన తిమ్మాపురం గ్రామంలో బీఎల్‌ఓగా పనిచేస్తుంది ఆమెకు ఇద్దరు కుమార్తెలు గత కొద్ది రోజుల క్రితం బాధితురాలి భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారు. బాధితురాలు బీద కుటుంబం కావడంతో ప్రభుత్వం బాధితురాలు సహాయం చేయాలని స్థానికులు బాధితురాలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-2 గ్రూప్-3 పోటీ పరీక్షలలో ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు అర్హులైన మైనార్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి టి విజయేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 45 రోజులపాటు ఉచితంగా ఇచ్చే ఈ శిక్షణ కోసం అభ్యర్థులు ఈనెల 18లోగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్ మిర్యాలగూడ రోడ్డు నల్లగొండ నందు దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం ఫోన్ నెంబర్ 9494345471, 7981196060 ను సంప్రదించాలని తెలిపారు.